జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం 2-2-2026 పేజీ :16



# స్వయం ఉపాధి, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం చేయూత

- మాధారంలో గురు శిక్ష హస్త శిల్ప శిక్షణ కార్యక్రమం
- నిరుద్యోగ యువతకు నాయకపోడు మాస్కుల తయారి శిక్షణ
- మొదటి విడత 30 మంది నాయకపోడు యువతకు అవకాశం...
- జిల్లా కలెక్టర్ జితిస్ వి పాటిల్

04




02

# ఈ.. నిరీక్షణ.. ఇంకెన్నాళ్లు..?

- హైదరాబాద్ ,విజయవాడకు లేని బస్సు సర్వీసులు
- జిల్లా కేంద్రానికి నేరుగా లేని బస్సు సౌకర్యం
- జోరుగా ప్రైవేటు ట్రావెల్స్
- మూతబడిన ఆర్ ఓ వాటర్ ప్లాంట్
- దృష్టి సారించని ఆర్టీసీ అధికారులు

చర్ల మండలంలోని మండల వాసులు దూర ప్రాంతాలకు బస్సు సౌకర్యాలు లేక గత కొన్ని సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతూ "ఈ .నిరీక్షణ ..ఇంకెన్నాళ్లు"..?? అని అంటున్నారు . దూర ప్రాంతాలకు చర్ల మండలం నుంచి బస్సు సౌకర్యాలపై ప్రజా జ్యోతి పత్రికలో వరుస కథనాలతో స్పందించిన ఆర్టీసీ అధికారులు చర్ల మండల నుంచి రాజమండ్రికి బస్సు సౌకర్యం కల్పించడంతో మండల వాసుల సౌకర్యాన్ని వినియోగించుకుంటూ ఆర్టీసీ అధికారులు కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ సందర్భంగా చర్ల మండల వాసులు దూర ప్రాంతాలు అయిన హైదరాబాద్, విజయవాడ వరంగల్ కు, చర్ల మండలం నుండి బస్సు సౌకర్యాలని కల్పించవలసిందిగా ఆర్టీసీ అధికారులను కోరుతున్నారు .

**చర్ల, ఫిబ్రవరి 01:(ప్రజా జ్యోతి ):**

## ఇది మన లెక్క...

# కాంగ్రెస్ గెలుపు పక్క

- మున్సిపాలిటీలో ఎగిరే తొలి జెండా కాంగ్రెస్ దే
- పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి అవకాశం వస్తుంది
- మాజీ ముఖ్యమంత్రి రాజశేఖరన్న ఉన్నప్పటి నుంచే కమ్యూనిస్టులతో అనుబంధం ఉంది
- అశ్వారావుపేట మున్సిపాలిటీ క్లీన్ స్వీప్ చేసి ముఖ్యమంత్రి కె కానుకగా ఇవ్వాలి...
- కొండ సురేఖ... రాష్ట్ర దేవాదాయ, అటవీశాఖ మంత్రి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జ్
- కార్యకర్తల సూచనల మేరకే అభ్యర్థుల ఎంపిక.. ఎమ్మెల్యే జారే

03



# ఈ.. నిరీక్షణ..ఇంకెన్నాళ్లు..?

**చర్ల, ఫిబ్రవరి 01:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలోని మండల వాసులు దూర ప్రాంతాలకు బస్సు సౌకర్యాలు లేక గత కొన్ని సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతూ "ఈ .నిరీక్షణ ..ఇంకెన్నాళ్లు"..?? అని అంటున్నారు . దూర ప్రాంతాలకు చర్ల మండలం నుంచి బస్సు సౌకర్యాలపై ప్రజా జ్యోతి పత్రికలో వరుస కథనాలతో స్పందించిన ఆర్టీసీ అధికారులు చర్ల మండల నుంచి రాజమండ్రికి బస్సు సౌకర్యం కల్పించడంతో మండల వాసుల సౌకర్యాన్ని వినియోగించు కుంటూ ఆర్టీసీ అధికారులు కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ సందర్భంగా చర్ల మండల వాసులు దూర ప్రాంతాలు అయిన హైదరాబాద్, విజయవాడ వరంగల్ కు, చర్ల మండలం నుండి బస్సు సౌకర్యాలని కల్పించవలసిందిగా ఆర్టీసీ అధికారులను కోరుతున్నారు . భద్రాచలం డివిజన్లో చర్ల మండలంలోని బస్టాండ్ పెద్దది అని చర్ల మండలం నుంచి నిత్యం హైదరాబాద్ కు ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు రవాణా సాగిస్తున్నాయని ఒక్కొక్కసారి ఒక్కొక్క విధంగా టికెట్ రేటుని పెడుతున్నారని అదే ఆర్టీసీ బస్సు సౌకర్యం దూర ప్రాంతాలైన హైదరాబాద్, విజయవాడ ,వరంగల్ కి చర్ల మండలం నుంచి సదుపాయం కల్పించినట్లయితే ఆర్టీసీ వారు నిర్ణయించిన ధరకే మండల వాసులు ప్రయాణాన్ని సాగించవచ్చునని మారుతున్న కాలానుగుణంగా మండలం నుంచి నిత్యం ఉన్నత చదువుల నిమిత్తం ,వ్యాపారాల నిమిత్తం, ఆరోగ్య సమస్యల నిమిత్తం దూర ప్రాంతాలకు వెళ్ళవలసిన పరిస్థితి ఉన్నదని మండలం నుంచి సౌకర్యం లేకపోవడం వల్ల భద్రాచలం వెళ్ళి వెళ్లవలసిన పరిస్థితి వస్తున్నదని మండల వాసులు అంటున్నారు . ప్రభుత్వ ఆర్టీసీ బస్సులు లేకపోవటంతో ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి వస్తున్నదని చర్ల మండలం వ్యవసాయ ఆధారిత ప్రాంతమైనందున రైతులందరూ మిర్చి, పొగాకు,వరి ,పత్తి వంటి పంటలను సాగు చేసుకుంటూ ఉంటారని మిరప, పత్తి ,పొగాకు వాటిని భద్రపరిచేందుకు గుంటూరు, విజయవాడ కోల్డ్ స్టోరేజ్ కి వెళ్ళవలసి వస్తుందని మరికొన్నిసార్లు వరంగల్ కోల్డ్ స్టోరేజ్ లు కూడా వెళ్లవలసి వస్తుందని మండలం నుంచి నేరుగా బస్సు సౌకర్యాలు లేకపోవడం వలన నిరంతరం ఇబ్బందులకు గురవుతున్నామని అంటున్నారు . ఆర్టీసీ వారు చొరవ తీసుకొని ప్రభుత్వ అధికారులు దృష్టి సారించి చర్ల మండలం నుంచి దూర ప్రాంతాలైన హైదరాబాద్ ,విజయవాడ వరంగల్ కు, బస్సు సౌకర్యాలు కల్పించాలని మండల వాసులు కోరుతున్నారు .అదేవిధంగా మండలం నుంచి జిల్లా కేంద్రానికి ఒక్క బస్సు కూడా లేదని ఏ సమస్య వచ్చినా జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాలు ఇవ్వటానికి మిగిలిన అధికారం కలవడానికి భద్రాచలం వెళ్లి వెళ్లవలసి వస్తున్నదని మండలం నుంచి కనీసం ఒక బస్సు జిల్లా కేంద్రానికి ఏర్పాటు చేయవలసిందిగా చర్ల మండల ప్రజలు ఆర్టీసీ అధికారులను కోరుతున్నారు. చర్ల మండలం పై ఆర్టీసీ అధికారులు దృష్టి ఎందుకు సాధించట్లేదు అర్థం కావటం లేదని మండల ప్రజలు ఆర్టీసీ బస్సు సౌకర్యాలకు నోచుకోరా అని దూరప్రాంతాలకు ప్రైవేటు వాహనాల్లో



రోజు ప్రయాణించే చర్ల మండల వాసులు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించినట్లయితే ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేస్తారని మండల వాసులు అంటున్నారు .ఆర్టీసీ అధికారులు ఎందుకు దృష్టి సారించి చర్ల నుండి దూర ప్రాంతాలకు ఏసి బస్సులు వేసే అవకాశాలు లేనప్పుడు కనీసం సూపర్ లగ్జరీ, డీలక్స్ బస్సులు వేసి చర్ల మండల వాసులు గత కొన్ని సంవత్సరాలుగా వేచి చూస్తున్నా నిరీక్షణను పరిష్కరించే విధంగా చర్ల మండలం నుంచి బస్సు సర్వీసును ప్రారంభించవలసిందిగా కోరుతున్నామని అంటున్నారు .ఈ సౌకర్యాన్ని మండల వాసులు ఉపయోగించుకుంటారని ప్రస్తుతం రాజమండ్రి కి బస్సు సౌకర్యం కల్పించడంతో ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆ సౌకర్యాన్ని మండల వాసులు ఉపయోగించుకుని రాజమండ్రికి వారి యొక్క అవసరాలకి ఈ బస్సు సౌకర్యంను ఉపయోగించుకుంటున్నారని అన్నారు.

**మూత బడిన ఆర్ ఓ వాటర్ ప్లాంట్:**

చర్ల మండలంలోని పేదల దాహార్తిని తీర్చేందుకు ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్ లో ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను దాతల సహకారంతో ఏర్పాటు చేసిన విషయం అందరికీ తెలిసినదే. కానీ మూడు నాళ్ళ ముచ్చట మాదిరిగా ప్రారంభించిన కొన్ని రోజులకే మూతపడటం నిరుపయోగంగా ఉండటంతో దాతలధనం వృధానా అని దాతలు వాపోతున్నారు. ప్రయాణించే ప్రయాణికులకు పేదలకు త్రాగునీటి సౌకర్యం లేక ఇబ్బందులకు గురవుతున్నారని మండల వాసులు అంటున్నారు . గతంలో ఇదే సమస్యను భద్రాచలం డిపో మేనేజర్ దృష్టికి తీసుకురాగా త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని కానీ అది ఇంతవరకు సమస్య పరిష్కారం కాలేదని రానున్న వేసవికాలంలో పేదల దాహార్తిని తీర్చేందుకు చర్ల మండలంలో దాతల సహకారంతో బస్టాండ్ లో ఏర్పాటు చేసిన ఆరో వాటర్ ప్లాంట్ ని ఆర్టీసీ ప్రభుత్వ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులకు ,పేద ప్రజల దాహార్తిని తీర్చే విధంగా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు .

## భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ వివరణ:

చర్ల మండలం నుంచి దూర ప్రాంతాలకు బస్సు సౌకర్యాల పై భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ జంగయ్యను వివరణ కోరగా వారు మాట్లాడుతూ చర్ల నుంచి దూర ప్రాంతాలైన హైదరాబాద్, విజయవాడకు బస్సు సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు



చేపడుతున్నామని అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళామని త్వరలోనే చర్ల నుంచి దూర ప్రాంతాలకు బస్సు సౌకర్యాల అందించే విధంగా చూస్తామని అన్నారు. బస్టాండ్ లో ఉన్న ఆర్వో వాటర్ ప్లాంట్ ని బాగు చేయించి ప్రజలు ఉపయోగించుకునే విధంగా చూస్తామని తెలియజేశారు.



## డిసిసిబి. చైర్మన్ పదవి ఆదివాసీలకే ఇవ్వాలి

**పాయం సత్యనారాయణ డిమాండ్.**

**చర్ల, ఫిబ్రవరి 01:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలం ఆదివారం కొయ్యూరు గ్రామంలో పూణెం వర ప్రసాద్ అధ్యక్షతన జివిఎస్ పీ సమావేశం నిర్వహించారు .ఈ సందర్భగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ మండలాల్లో సన్న చిన్న కారులు వ్యవసాయ రంగంలో ఉన్నప్పటికీ మెజార్టీ రైతులు ఎక్కువ శాతం ఆదివాసి రైతులు వ్యవసాయం కొనసాగిస్తున్నారు అని చర్ల వ్యవసాయ డిసిసిబి సొసైటీ ఏర్పడిన నాటి నుండీ ఇప్పటివరకు చర్ల ఏజెన్సీ ప్రాంతం నుండి డిసిసిబి సొసైటీ చైర్మన్ అయిన దాఖలాలు కనిపించలేదని అన్నారు .మండలంలోఏ ఎన్నికలు వచ్చినపుడు వివిధ పార్టీ నాయకులు ఆదివాసీల ఓట్లను వేయించుకుని రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. పదవుల విషయం వచ్చేసరికి ఆదివాసులను విస్మరించారని స్థానిక ఎమ్మెల్యే గిరిజనేతరులకు హామీ ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. మండలంలో రైతు ఆత్మ కమిటీ చైర్మన్ పదవి కూడా ఆదివాసులకే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇర్పా ప్రకాష్. శరసందీప్. వాడకిరణ్ కుమార్. ఇర్ప అవినాష్. మరం జస్వంత్ పాల్గొన్నారు .

## గ్రామాభివృద్ధిలో సర్పంచ్

(లింగాపురం పంచాయతీ సర్పంచ్ గుగులోతు మంగ

**చర్ల, ఫిబ్రవరి 01:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలోని లింగాపురం పంచాయతీ సర్పంచ్ గా గెలిచిన అతికొద్ది రోజుల్లోనే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తున్నారు లింగాపురం సర్పంచ్ గుగులోతు మంగ. ప్రతిరోజు గ్రామంలోని ప్రతి వార్డుకు పర్యటిస్తూ సామాన్య ప్రజలని కలిసి మాట్లాడుతూ సమస్యలు తెలుసుకుని ప్రజల సమస్యలే తన సమస్యలనుకొని కుటుంబంలో ఒక ఒక ఆడబిడ్డ గా వారి అవసరాలు తీర్చి గ్రామాభివృద్ధి తన ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు లింగాపురం సర్పంచ్ గుగులోతు మంగ . ఎన్నడూ లేనివిధంగా రోడ్ల ఇరుపక్కల ఉన్న చెట్లను



తొలగించి, ఎప్పటికప్పుడు నీటి సమస్యని తెలుసుకుంటూ, ప్రతి ఇంటిలో వెలుగు నింపాలని గ్రామంలోని అన్ని వీధిలైట్లు దగ్గరుండి వేయించారు . గ్రామంలో వెలుగు నింపడమే కాకుండా రోజంతా కష్టపడితే వచ్చిన అటల రూపాయలతో నాటు సారాయి దుకాణాల దగ్గర తాగి భార్య పిల్లల్ని పోషించలేని పరిస్థితిలో ఉన్న కుటుంబాల పరిస్థితి చూసి చెలించిపోయి లింగాపురం పంచాయతీలోని నాటు సారాయి మహమ్మారిని తరిమి కొట్టాలని మొట్టమొదటి బాడీ మీటింగ్ లోనే తీర్మానం చేయించి ప్రతిరోజు సాయంకాలం గ్రామాల్లో తిరిగి ఎవరైనా అమ్మేవారు ఉన్నారా లేదా అని అడిగి తెలుసుకుని ముందుకు సాగుతున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మరిచిపోయే కాలంలో ఇచ్చిన వాగ్దానాల నిలబెట్టుకుంటూ ప్రతినిత్యం ప్రజల మధ్యలో ప్రజా సమస్యల పరిష్కరించే దిశగా ముందుకు వెళుతూ లింగాపురం గ్రామపంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు సర్పంచ్ గుగులోతు మంగ కృషి చేస్తున్నారు.

# మున్సిపాలిటీలో ఎగిరే తొలి జెండా కాంగ్రెస్‌దే

**అశ్వారావుపేట, ఫిబ్రవరి 01, ప్రజాజ్యోతి :** అశ్వారావుపేట మున్సిపాలిటీ లో ఎగిరే తొలి జెండా కాంగ్రెస్ పార్టీ దేనని ఇది మన లెక్క కాంగ్రెస్ మున్సిపాలిటీ కైవసం చేసుకోవడం పక్కా అని రాష్ట్ర దేవాదాయ, అటవీశాఖ మంత్రి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి కొండా సురేఖ అన్నారు. ఆదివారం స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ అధ్యక్షతన పట్టణంలోని భద్రాచలం రోడ్డులో శ్రీ శ్రీ ఫంక్షన్ హాల్ లో మున్సిపాలిటీ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కొండా సురేఖ మాట్లాడుతూ కార్యకర్తల కష్టంతోనే ఎమ్మెల్యేలు మంత్రులుగా మేము ఈ స్థానంలో ఉన్నామని ఇప్పుడు మీకు ప్రజాప్రతినిధులుగా అవకాశం వచ్చిందన్నారు. ప్రజాక్షేత్రంలో నిలిచిన మీరు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలతో ప్రజలకు వివరిస్తూ స్థానిక సమస్యలను గుర్తిస్తూ గెలుపుకు బాట వేసుకోవాలన్నారు. కమ్యూనిస్టులు నిరంతరం ప్రజా సమస్యలపైనే పోరాటం చేస్తూ వారి సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా పని చేస్తారన్నారు . మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కమ్యూనిస్టులకు సముచిత స్థానం కల్పించారని ఇప్పుడు ఈ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీతో కలిసి వారు నడవడం మంచి పరిణామం అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రుల సహకారంతో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో మున్సిపాలిటీ గెలిచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కానుకగా ఇవ్వాలన్నారు.



**కార్యకర్తల సూచనల మేరకే అభ్యర్థుల ఎంపిక.. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**

అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రతి వార్డులోనూ పది మంది క్రియాశీలక కార్యకర్తలను ఎంపిక చేసి వారి సూచనలు, అభిప్రాయాలను పరిగణంలోనికి తీసుకొని పార్టీలో పోటీ చేసే అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. 22 వార్డులలో గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని పూర్తిస్థాయిలో మున్సిపాలిటీని గెలిపించుకొని సత్తా చాటుతామన్నారు . ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట ప్రసన్న ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, పిసిసి నాయకులు ఏనుగులు అర్జున్ రావు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీకటి కార్తీక్ నియోజకవర్గ నాయకులు జూపల్లి రమేష్ మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు సీనియర్ నాయకులు చిన్నంశెట్టి సత్యనారాయణ, జూపల్లి ప్రమోద్, ఆకుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమం

**చర్ల, ఫిబ్రవరి 01:(ప్రజా జ్యోతి):** చర్ల మండలంలో ఆదివారం మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ కి సిట్ నోటీసులు ఇచ్చి పనికి రాని ఫోన్ ట్యాపింగ్ కేసును అడ్డు పెట్టుకొని కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై నిరసనగా చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో చర్ల మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తెలియజేసారు. తేగడ గ్రామంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతు 14 సంవత్సరాలు ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రం సాధించిన కెసిఆర్ అపరభగీరదుడు అని కెసిఆర్ పై తప్పుడు కేసులు పెట్టి వారి కుటుంబ సభ్యుల పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు అని ప్రజలు ప్రభుత్వం చేస్తున్న పనులు అన్నీ గమనిస్తున్నారు అని అన్నారు .కెసిఆర్ ప్రజల గుండెల్లో నిలిచే వ్యక్తి అని రాబోయే కాలంలో ప్రజలు ఓటు ద్వారా కాంగ్రెస్ కి బుద్ధి



చెప్పుతారని తెలియజేసారు.ఈ నిరసన కార్యక్రమం లో తెగడ సర్పంచ్ మురళీకృష్ణ, గ్రామ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మామిడి రాజు, రాంప్రసాద్, యస్ టి సెల్ కార్యదర్శి కారం కన్నారావ్, యసి సెల్ అధ్యక్షుడు కొంబత్తి రాము, యస్ కె సాదిక్, పెద్ద మిడిసిలేరు సర్పంచి బెండబోయిన సుహాసిని, సోషల్ మీడియా పంజా రాజు ,మండల బిఆర్ యస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# కేసీఆర్‌కు సిట్ నోటీసులపై బీఆర్ఎస్ నాయకుల నిరసన



**టేకులపల్లి,ఫిబ్రవరి01,ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులందజేతకు నిరసిస్తూ ఆదివారం టేకులపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాజీ సీఎం కేసీఆర్ పై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మెర్ల వరప్రసాద్ గౌడ్, బోడ బాలు నాయక్, నాయకులు అప్పారావు,రామనాయక్, బాలాజీ, లాలు నాయక్, హుస్సేన్ నాయక్, రాజ్ కుమార్, మౌలానా, తదితరులు పాల్గొన్నారు.

# నన్ను కాపాడండి

**చర్ల, ఫిబ్రవరి 01:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో తేగడ గ్రామంలో శనివారం ఇసుక ర్యాంపు లారీలను అడ్డుకున్న సందర్భంగా తేగడకు చెందిన నరేష్ తనపై దాడి జరిగిందని ఆరోపిస్తూ తనను రక్షించాలని కోరుతూ ఆదివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు .ఆ ప్రకటనలో ఆదివారం వీరభద్ర సొసైటీకి చెందిన మహిళలు దాడి చేయడం జరిగింది అని ఈ విషయమై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాను అని గత అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో కాపుల నాగరాజు ముగ్గురు అనుచరులతో నా



ఇంటి మీదకు వచ్చి నన్ను గొంతు నులిమి దాడి చేసి కేసు వాపసు తీసుకోమని బెదిరించారు అని ఆరోపించారు .తనకు ఎమ్మెల్యే, ఎంపీ, పోలీస్ అధికారులు తెలుసునని అతడిని ఎవ్వరూ ఏమీ చేయలేరని కేసు వాపసు తీసుకోకపోతే ఇసుక లారీతో గుద్దించి చంపేస్తానని బెదిరించాడు అని నన్ను ఇంట్లోకి నెట్టి బయట గొళ్ళెం పెట్టి వెళ్లాడు. అని ఇంటి పక్కన వారికి ఫోన్ చేస్తే వచ్చి తీసారు అని కాపుల నాగరాజు,అతడి అనుచరుల నుండి నాకు ప్రాణహాని ఉంది అని ఆరోపించారు .వారినుండి నన్ను కాపాడండి అని అసలు ఇసుక ర్యాంపుల్లో కాపుల నాగరాజుకి ఏం పని? అని ఆయన గ్రామం కేశవాపురం అని అక్కడ పనులు చూసుకోకుండా కొయ్యూరు,ఆర్ కొత్తగూడెం,కుదునూరు,తేగడ గ్రామ పంచాయతీలలోని ఇసుక సొసైటీల పనుల్లో జోక్యం చేసుకొని ప్రజలను రెచ్చగొట్టి గొడవలు సృష్టించి తాను లాభం పొందుతున్నాడు అని జనాల మధ్య జగడాలు పెడుతున్న అతనిపై చర్యలు తీసుకోవాలి కోరారు .

# హామీల అమలు అడిగితే అక్రమ కేసులు.

**తెల్లం భాస్కర్. గుండాల ప్రజా జ్యోతి ఫిబ్రవరి 1:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుపర్చాలని బిఆర్ఎస్ పార్టీ అడుగుతే కేసుల పేరుతో విచారణలకు పిలిచి పార్టీపై నిందలు వేయడం సరికాదని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్ నాయకులు గడ్డం వీరన్న లు అన్నారు ఆదివారం మండల కేంద్రంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం వారు మాట్లాడారు షిష్ పేరుతో కేసీఆర్ను ఇబ్బందులు పెట్టడం సరికాదన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి ప్రతిపక్షంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీపై పనికిరాని ఆరోపణలు చేయడం విడ్డూరమన్నారు ఎన్నికలు వస్తున్నాయంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి టిఆర్ఎస్ పార్టీ పై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ డైవర్షన్ రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారని వారన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తూ ప్రజల బాగోగులు చూడాల్సింది పోయి ప్రతిపక్షంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ పై నాయకులపై కక్ష సాధింపు చర్యలు చేపట్టడం సరికాదన్నారు రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచకుండా ప్రతిపక్షంలో ఉన్న పార్టీపై కక్ష సాధింపు చర్యలు చేయడం విడ్డూరమన్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకొని మంచి పాలన అందించాలన్నారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ అధికార ప్రతినిధి తిరుగొల్లూరి రాము యువజన యోగా అధ్యక్షులు సయ్యద్ అజ్జు ఉప సర్పంచ్ తాటి పాపారావు ఎస్సీ సెల్ అధ్యక్షులు నిట్ట రాములు ఎస్ టి వి బాగా అధ్యక్షులు లక్ష్మీనారాయణ నాయకులు జాడి ప్రభాకర్ సుధాకర్ తాటి కృష్ణ కుంజ సుధాకర్ మల్లయ్య గంగాధర్ ప్రమోద్ సతీష్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు



# విద్య జీవితాన్ని మార్చే ఆయుధం

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**పాల్వంచ :ఫిబ్రవరి 1: ప్రజా జ్యోతి :** విద్య జీవితాన్ని మార్చే ఆయుధం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. ఆదివారం జిల్లాలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న 16 షెడ్యూల్డ్ కులాల వసతి గృహాలలో 10వ తరగతి చదువుతున్న 212 మంది విద్యార్థినీ విద్యార్థులకు ప్రేరణ, శిక్షణ తరగతులను కొత్తగూడెం క్లబ్‌లో ఏర్పాటు చేశారు , విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంపొందించి, పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి భారత రాజ్యాంగ డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్య అనేది జీవితాన్ని మార్చే ప్రధాన ఆయుధమని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని సూచించారు. 10వ తరగతిలో వచ్చే మార్కులు మాత్రమే జీవిత విజయానికి కొలమానం కాదని, నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించి సమాజంలో స్థిరపడినప్పుడే నిజమైన విజయాన్ని పొందినట్టు అవుతుందని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల వంటి విలువలను అలవర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వము ఎస్సీ విద్యార్థుల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, వార్డెన్ల సూచనలను పాటిస్తూ నిరంతర కృషితో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ ప్రేరణ, శిక్షణ తరగతుల ద్వారా విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెరిగి, మెరుగైన విద్యా ఫలితాలు సాధించేందుకు దోహదపడుతాయని అన్నారు, అనంతరం సబ్జెక్టు నిపుణులు విద్యార్థులకు 10వ తరగతి పరీక్షలకు సంబంధించిన ముఖ్యమైన బోధన అంశాలపై శిక్షణ అందించారు. ప్రతి సబ్జెక్టులో ముఖ్యమైన అధ్యాయాలు, ప్రశ్నల రూపకల్పన, సమయ నిర్వహణ, పరీక్షలలో మార్కులు ఎలా సాధించాలి అనే అంశాలపై వివరంగా బోధించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తూ, పరీక్షలపై ఉన్న భయాన్ని తొలగించే విధంగా మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఎ. శ్రీలత, సహాయ సంక్షేమ అధికారులు కొప్పుల హనుమంతరావు, సిహెచ్. అక్షయ్, జిల్లాలోని వసతి గృహ సంక్షేమ అధికారులు, కార్యాలయ సిబ్బంది ఆర్.వి.ఆర్. ప్రసాద్, నరసింహారావు, సాయి చరణ్, నాగలక్ష్మి, బోధన సిబ్బంది తారాచంద్, మోహన్ రావు, దస్తగిరి, బి.వి.ఎల్. కుమార్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## యువకుడిపై మూకుమ్మడి దాడి..!

**నాకు ప్రాణహాని ఉంది**





**టేకులపల్లి,ఫిబ్రవరి01,ప్రజాజ్యోతి :** టేకులపల్లి మండలంలోని దాసుతండా పంచాయతీ రేగులతండా గ్రామంలోని యువకుడిపై యువకులు మూకుమ్మడి దాడి చేసిన ఘటన ఆదివారం మండలంలో చోటుచేసుకుంది. బాధితుడు ఇస్లావత్ సాయికృష్ణ విలేకరులతో మాట్లాడుతూ టేకులపల్లి మండలంలోని రేగులతండా గ్రామంలో క్రికెట్ ఆడుతున్న క్రమంలో ఒక్కసారిగా జీపులో వచ్చి అందులో ఉన్న కర్రలతో ఇస్లావత్ గణేష్, ఇస్లావత్ తిరుపతి, ఇస్లావత్ నందు, నిఖీల్ లు విచక్షణారహితంగా కొట్టారని సాయి ఆరోపించారు. ఆదే కాకుండా ఇంటిపై దాడికి వచ్చి, తండ్రి ఆరోగ్యం బాగా లేకున్నా దాడికి పాల్పడి, అడ్డొచ్చిన తల్లి కళ్ళల్లో కారం కొట్టారని, గొడ్డలితో దాడికి వచ్చారని, టేకులపల్లి పోలీస్ స్టేషన్ కు గాయాలతో ఫిర్యాదుకు వెళ్ళి దెగ్గరలో ఉన్న రిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నా నన్ను చంపడానికి ప్రయత్నం చేశారని సాయి ఆరోపించారు. టేకులపల్లి పోలీస్ ఫిర్యాదు చేసినట్లు పోలీస్ అధికారులు తనపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని తనకు ప్రాణహాని ఉందని బాధితుడు సాయికృష్ణ తెలిపారు.

## స్వయం ఉపాధి, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం చేయూత



**ములకలపల్లి, ఫిబ్రవరి 01, ప్రజా జ్యోతి:** నిరుద్యోగ యువతీ యువకులు స్వయం ఉపాధి హార్దికాభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం సహాయం చేస్తుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మండలంలోని మాదారం గ్రామంలో ఏర్పాటు చేసిన నాయకపోడు మాస్కల తయారీ యూనిట్‌ను జిల్లా కలెక్టర్ జితిష్ వి. పాటిల్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాదారం గ్రామంలో తయారవుతున్న నాయకపోడు మాస్కలకు రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు ఉందని తెలిపారు. నాయకపోడు సంస్కృతి, సంప్రదాయ కళలకు ఇది నిదర్శనమని అన్నారు. మండలంలోని నాయకపోడు నిరుద్యోగ యువతి, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో "గురు శిక్ష హస్త శిల్ప శిక్షణ" కార్యక్రమం ద్వారా రెండు నెలల పాటు ఉచిత శిక్షణను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ శిక్షణ తరగతులు నేటి నుంచి ప్రారంభమవుతాయని, 30 మంది నిరుద్యోగ యువతి, యువకులను శిక్షణ తీసుకోవటానికి ఎంపిక చేసినట్లు చెప్పారు. శిక్షణకు హాజరయ్యే వారికి ప్రతిరోజూ రూ.300 చొప్పున స్కాలర్‌షిప్ అందజేస్తామని, శిక్షణ పూర్తయిన అనంతరం స్వయం ఉపాధి, ఆదాయభివృద్ధి కార్యక్రమాల కోసం ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని డిఆర్ డి ఏ ఏపీఎం రామ్ కుమార్, సీసీ ఆర్. ఉపేందర్ పర్యవేక్షిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ క్రాఫ్ట్ పర్సన్ అంజన్ కుమార్, ఏపీఎం రామ్ కుమార్, సీసీ ఉపేందర్, మాస్క తయారీ యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.



## మ్యూనిస్టు ఉద్యమానికి చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి లగడపాటి కృష్ణ

**సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్**

**లగడపాటి 13వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు**

**ములకలపల్లి, ఫిబ్రవరి 01, ప్రజా జ్యోతి:** ములకలపల్లి కమ్యూనిస్టు ఉద్యమంలో సీపీఐ పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన నాయకుడు అమరజీవి లగడపాటి కృష్ణ అని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్ అన్నారు. జగన్నాథపురం గ్రామంలో సీపీఐ మాజీ మండల కార్యదర్శి అమరజీవి లగడపాటి కృష్ణ 13వ వర్ధంతి సందర్భంగా ఆదివారం లగడపాటి స్మారక స్తూపం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. ముందుగా ఆయన స్మారక స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నరాటి ప్రసాద్ మాట్లాడుతూ, ఆనాడు బూర్గంపాడు ఎమ్మెల్యేగా ఊకే అబ్బయ్య, పార్లమెంటు సభ్యులుగా కుంజా బిక్షం, సోడే రామయ్య ఉన్న సమయంలో ములకలపల్లి మండలంలో సీపీఐ పార్టీ బలంగా నిలవడానికి లగడపాటి కృష్ణ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. సీపీఐ పార్టీ మండల స్థాయిలో విస్తరించడానికి ఆయన కీలక పాత్ర పోషించారని, అన్ని రాజకీయ పార్టీల నాయకులతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగించిన వ్యక్తిగా లగడపాటి కృష్ణ గుర్తింపు పొందారనిగుర్తుచేశారు. ఆయన అకాల మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు ఎస్.కే. జబ్బార్, అనుముల సాయి, వీరు నాయక్, రంజిత్, అంతటి ఐలయ్య, కాంగ్రెస్ నాయకుడు గాదేగోని జగదీష్, టీడీపీ నాయకులు కోమళ్ల దుర్గప్రసాద్, పామర్తి కృష్ణ, లగడపాటి నరసింహారావు, రఘు, ప్రగడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయాన్ని సందర్శించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ కార్యదర్శి

**ములకలపల్లి, ఫిబ్రవరి 01, ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలోని శ్రీ ఉమా పృథ్వీ రామలింగేశ్వర స్వామి దేవస్థానాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ శాఖ కమిషనర్ జే. వెంకట మురళి (ఐఏఎస్) ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు నరాటి ప్రసాద్, కమిటీ సభ్యులు, అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం వెంకట మురళి మాట్లాడుతూ, ములకలపల్లి గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని, పాడిపంటలతో మండలం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. తాను సుమారు 24 సంవత్సరాల క్రితం ములకలపల్లిలో పోలీస్ ఎస్ఐగా రెండు సంవత్సరాలు పనిచేసే అవకాశం లభించిందని గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో మండలంలో శాంతి భద్రతలను సమర్థవంతంగా కాపాడటం జరిగిందని, ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించారని కొనియాడారు. తాను ఎక్కడ ఉన్నా ములకలపల్లి మండల ప్రజలతో స్నేహ సంబంధాలను కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నరాటి ప్రసాద్, ఉప సర్పంచ్ లలితారావు, పువ్వాల మంగపతి, శనగపాటి సీతారాములు, సిహెచ్ వెంకటేశ్వరరావు, కోదుమూరు వీరగోపాల్, బికుమల్ల వేణుగోపాల్, శ్రీరాముల నాగేశ్వరరావు, కుంచారపు శ్రీనివాసరావు, ఊకంటి రవికుమార్, పద్ధం నరసింహారావు, సత్యనారాయణరెడ్డి, ప్రభాకర్, ముకుందల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# పెద్దమ్మతల్లి ఆలయంలో వైభవంగా చండీహోమం



**పాల్వంచ: ఫిబ్రవరి 1: ప్రజా జ్యోతి:** పౌర్ణమిని పురస్కరించుకొని పాల్వంచ మండల పరిధిలోని కేశవాపురం, జగన్నాధపురం గ్రామంలో కొలువుతీరిన కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో చండీ హోమం పూజ కార్యక్రమాన్ని ఆదివారం ఆలయ పూజారుడు ఘనంగా నిర్వహించారు, ఆలయ ఆవరణలో నీ యాగశాలలో పూజా కార్యక్రమం నిర్వహించగా ముందుగా మేళతాళాలతో, వేదమంత్రాలతో అమ్మవారి ఉత్సవ విగ్రహమును దేవాలయం నుండి యాగశాలకు తీసుకొనివచ్చి, మండపారాధన, గణపతి పూజలు జరిపి. అనంతరం చండీనోమం చేసిన అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు ఈ హోమంలో 21 మంది దంపతులు ఒక్కొక్కరు రూ. 2516/- రుసుము చెల్లించి చండీహోమంలో పాల్గొన్నారు. చండీహోమం అనంతరం అర్చకులు, వేదపండితులు చండీహోమంలో పాల్గొన్న వారికి ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాన్ని అందజేశారు, ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండికాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు , కొంతమంది భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించారు, ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్.రజనీకుమారి, పాలకమండలి సభ్యులు చెవుగాని పాపారావు. పెండ్లి రామిరెడ్డి, శనిగారపు శ్రీనివాస రావు పాల్గొన్నారు.

**ఈ నెల 06 వ తేదీన ఆలయంలో టెండర్ -కం- బహిరంగ వేలములు**

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు ఈనెల 6న మధ్యాహ్నం 2.00 గంవల నుండి దేవస్థానమునకు చెందిన కొత్త కాంప్లెక్స్ ని షాపు- 1,2,3 లను, పాతకాంప్లెక్స్ లోని షాళ్ళు నెం-3, 4. భక్తులు సమర్పించిన చీరలు ప్రోగులేన కునే లైసెన్సుహక్కు, పూలు, హూలదండలు అమ్ముకొనుపళ్ళు, ఫోటో లో తీనకొనుట లీజులు హక్కులు పొందేందుకు దేవస్థానం తరపున ప్రోగుచేసిన 5000 చీరలు అమ్మకమునకు సీల్డ్ టెండర్-కం-బహిరంగ వేలం నిర్వహించినట్లు ఆలయ ఈవో తెలిపారు, పూర్తి వివరాలకు దేవస్థాన కార్యాలయంలో సంప్రదించాలని కోరారు

# విద్యను అభ్యసించే దివ్యాంగ విద్యార్థులకు లాప్ టాప్స్/టాబ్స్ సహాయ ఉపకరణముల కోసం ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరణ జిల్లా సంక్షేమ అధికారిని లేనీనా



**పాల్వంచ: ఫిబ్రవరి 1: ప్రజా జ్యోతి:** జిల్లా నందు డిగ్రీ లేదా తత్సమాన కోర్సులు, పి.జి, పి.హెచ్.డి. అభ్యసిస్తున్న దివ్యాంగ విద్యార్థులు అంధులు, బధిరులు ,శారీరక దివ్యాంగులకు తెలంగాణ వికలాంగుల కో-ఆపరేటివ్ కార్పొరేషన్, హైదరాబాదు వారి ద్వారా సహాయ ఉపకరణములు ల్యాప్ టాప్స్, టాబ్స్ కొరకు ఆన్లైన్ http://tgobmms.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 10 వరకు పొడిగించనైనది. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొవాలని, ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చెయ్యాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లేనీనా ఆదివారం విలేకరులకు తెలిపారు, ఇతర వివరాలకు 6301981960, 8331006010 నంబర్లను సంప్రదించగలరు.

# సిట్ విచారణకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ భారీ బైక్ ర్యాలీ

**కేసీఆర్‌పై కక్షపూరిత రాజకీయాలు మానాలి: మెచ్చా నాగేశ్వరరావు**

**'సీఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్' నినాదాలతో దద్దరిల్లిన దమ్మపేట**



**దమ్మపేట,ఫిబ్రవరి.01,(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్న నేపథ్యంలో, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పై ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ పేరుతో జరుగుతున్న రాజకీయ దాడులను ఖండిస్తూ దమ్మపేట మండలంలో బిఆర్ఎస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నల్ల బ్యాడ్జీలు ధరించి దమ్మపేట నుంచి మందలపల్లి వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించగా, 'సీఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్' నినాదాలతో దమ్మపేట మండల కేంద్రం దద్దరిల్లింది. బైక్ ర్యాలీతో మండల కేంద్రం మొత్తం గులాబీమయంగా మారింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు. కక్షపూరిత రాజకీయాలు మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ జోలికి వస్తే చూస్తూ ఊరుకోమని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ బైక్ ర్యాలీలో వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు, మాజీ సొసైటీ చైర్మన్ రావు జోగేశ్వరావు, నియోజకవర్గ నాయకులు సోయ్యం విరభద్రం, మండల ఉపాధ్యక్షుడు గాజుబోయిన యేసు బాబు, యువజన విభాగ నియోజకవర్గ అధ్యక్షుడు యార్లగడ్డ శ్రీనివాసరావు, నాయకపోడు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రావుల శ్రీనివాసరావు, సర్పంచులు కొమరం సుశీల, యట్ల రామదాసు, రామకృష్ణ, మహేష్, మాజీ ఎంపీటీసీ కాసిని శ్రీను, మండల నాయకులు జలగం వాసు, తుమ్మల లక్ష్మణరావు, సోయ్యం రాజబాబు, అబ్దుల్ జిన్న, పాస్యం ప్రసాద్, సోడెం గంగరాజు, కృష్ణ, కోర్స వెంకటేశ్వరావు, మాజీ సర్పంచ్ ఉయ్యాల చిన వెంకటేశ్వరావు, నారాం రాజు, ఎస్సీ సెల్ నాయకులు మద్దెల పుల్లారావు, కార్మిక సంఘం నాయకులు గాజుబోయిన శ్రీనివాసరావు (ఆటో), కొలికపోగు ధర్మ, వార్డు సభ్యులు ఉయ్యాల లక్ష్మీనారాయణ, దారా రాము, రూప రాంబాబు, బండి ప్రసాద్, నాగయ్య, కాకా ప్రసాద్, శేషాద్రి, ముత్తు, సున్నం నరేంద్ర, వల్లెపు నాగేశ్వరావు, మడిపల్లి పోలయ్య, తోగర్ల వెంకటేశ్వరావు, పిట్టల లాలు తదితరులు పాల్గొన్నారు.

# కక్షపూరితంగానే కేసీఆర్ కి సిట్ నోటీసులు

**-కాయం శేఖర్**

**-అమరారం గ్రామ పంచాయతీ లో బీ ఆర్ ఎస్ నిరసన**

**పినపాక, ఫిబ్రవరి 01ప్రజాజ్యోతి:** కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తూ మాజీ సీఎం కేసీఆర్ కుటుంబాన్ని ఇబ్బందులకు గురిచేస్తుందని పినపాక మండల బీ ఆర్ ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు కాయం శేఖర్ ఆరోపించారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సిట్ నోటీస్ ఇవ్వడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూఆదివారం మండల పరిధి అమరారంలో బీ ఆర్ ఎస్ నాయకుల తో కలిసి ధర్నా నిర్వహించారు .ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించిన తెలంగాణ బాపు పైన సిట్ విచారణ పేరుతో రాజకీయ కక్ష సాధింపు చేస్తున్నారాని మండిపడ్డారు. రానున్న రోజుల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మొగిలి పల్లి నరసింహారావు, గ్రామ కమిటీ అధ్యక్షులు పాల్వంచ దివాకర్ . కొట్టేశీ ప్రసాద్. సోయం సుదర్శన్. పోలిబోయిన నరేష్. తాటి సందీప్. యాలం మల్లయ్య. ఎండి యాకూబ్. తోలెం సాగర్. కలేటి విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబుపై విషపూరిత వ్యాఖ్యలు

**దమ్మపేట,ఫిబ్రవరి.01,(ప్రజాజ్యోతి):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన అసభ్యకర వ్యాఖ్యలను దమ్మపేట మండల తెలుగుదేశం పార్టీ కమిటీ తీవ్రంగా ఖండించింది. రాజకీయ భేదాభిప్రాయాల పేరుతో హద్దులు దాటి మాట్లాడటం ప్రజాస్వామ్య సంస్కృతికి విరుద్ధమని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపేందుకు చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని, అలాంటి నాయకుడిపై దూషణాత్మక వ్యాఖ్యలు చేయడం దిగజారిన రాజకీయానికి నిదర్శనమని మండల టీడీపీ అధ్యక్షుడు ఎండి వలీపాషా, మాజీ సొసైటీ వైస్ చైర్మన్ కట్టం ఎర్రప్పు, ముల్కలపల్లి టీడీపీ అధ్యక్షుడు తెల్ల చెన్నయ్య అన్నారు. అంబటి రాంబాబు తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.